RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

www.aksharavedam.com

ప్రతి అక్షరం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 269 పేజీలు - 08 వెల - 02/- మంగళవారం 19 ఆగస్టు 2025


# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

**బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు**

**రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి**

**బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు**

**సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం**





**అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్18:** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని మిగతా2లో...



# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

**● గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్**

**అక్షరవేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 18:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భ ంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందిం చారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మిగతా2లో...

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

**అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్**


**ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి**

**ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**


**5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం**

**ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత**



**అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్18:** రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు మిగతా2లో...



# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

**- తమకే సపోర్ట్ ఇవ్వాలని రిక్వెస్ట్**

**అక్షరవేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 18:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక మిగతా2లో...


# ఓబుళాపురం మైనింగ్ కేసు

**మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు**




# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం



**అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్18:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' మిగతా2లో...

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ



**అక్షరవేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 18:** మహారాష్ట్ర గవర్న ర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మిగతా2లో...



# భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

**అవార్డు పొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం**

**అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్18:** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను మిగతా2లో...

# 2040 నాటికి చంద్రుడిపై అడుగు

**జాబిల్లిపై త్రివర్ణ పతాకం ఎగరవేస్తాం**

**లోక్‌సభలో శుభాంశు శుక్లాపై మంత్రి వెల్లడి**

**బీహార్‌పై చర్చించాలంటూ విపక్షాల వాకౌట్**



**అక్షరవేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 18:** భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రసంగించారు. శుభాంశు శుక్లా యాత్ర విజయవంతం కావడంతో పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో మిగతా2లో...

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన**

**అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి**



**అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్18:** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన మిగతా2లో...

# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వాలని కోరారు. వచ్చే నెల 9వ తేదీన ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఎన్డీయే కూటమి ఎస్‌వీ రాధాకృష్ణణ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా నేడో రేపో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఎన్డీయే భావిస్తోంది. ఈ క్రమంలోనే పోటీ లేకుండా చూసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేసి మాట్లాడారు. వాళ్ల నుంచి సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ కాల్ చేసి మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతానని జగన్ బదులిచ్చినట్లు సమాచారం.

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.

# 2040 నాటికి చంద్రుడిపై అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ యాత్రను చేపట్ట బోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు- పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తికాక ముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్ధవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసు

## ● మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు

**అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్18:** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# ఇదో చెత్త సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్ధార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘటనలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు


(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

## 2027 నాటికి సాకారమయ్యేలా కృషి

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్18:** 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# టిపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వై ద్యుల అంజన్ కుమార్‌నీ కలిసిన యూత్ నాయకుడు కోరే రా జ్ కుమార్



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 18:** సోమవారం కరీంనగర్‌లోని వారి నివాసంలో అంజన్ కుమార్‌ని కలిసి శాలువాలతో ఘనంగా యూత్ నాయకుడు కోరే రాజ్ కుమార్ సన్మానించినారు.

# పారిశుద్ధ్య విధి నిర్వహణలో ఆరోగ్యం జాగ్రత్త: కమిషనర్




**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 18:** పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో ప్రమాదాలకు , అనారోగ్యానికి గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య సిబ్బందికి రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది భద్రత కోసం అందజేసిన వ్యక్తిగత రక్షణ కిట్ ఉపయోగించడంతో పాటు వర్షంలో రెయిన్ కోట్లను కూడా తప్పనిసరిగా ధరించాలని అన్నారు. నాణ్యత లో రాజీ పడకుండా గతంలోకంటే మన్నికైన రెయిన్ కోట్లను తెప్పించి పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. నగరంలో వర్షాలు విపరీతంగా కురుస్తున్న దృష్ట్యా అంటువ్యాదులు ప్రబలకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డి ఇ శాంతి స్వరూప్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్, జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# టిబిసి ప్రజా సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ గౌడ్



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 18:** తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా గోదావరిఖని చెందిన గర్వాందుల శ్రీకాంత్ గౌడ్ ని నియమిస్తున్నట్లు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్, రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు పోలవేణి నరేష్ తెలిపారు. గోదావరిఖని లో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పోలవేణి నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, బడుగు బలహిన వర్గాల ప్రజలు బీసీ ల హక్కుల పోరాటం కోసం నా వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ పదవి రావడానికి సహకరించి బీసీ నాయకులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

**అక్షర వేదం/నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లా :-ఆగస్టు 18:** నెల్లికుదురు మండలం శ్రీరామగిరిలో యూరియ కోసం బారులు తీరిన రైతులు..శ్రీ రామగిరి పి.ఎ.సి.యస్ ఎదుట, ఈ రోజు తెల్లవారుజామున నుండే రైతలు యూరియా కోసం పడిగాపులు...వారం రోజుల నుండి తిరుగుతున్న యూరియ దొరకడం లేదంటున్న రైతులు...



# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఎక్సైజ్ పోలీసులు దాడి**

**ఒక వ్యక్తి అరెస్టు పరారీలో మరో నిందితుడు**

**4.900 కిలోల గంజాయి, ఒక సెల్ ఫోన్ ద్విచక్ర వాహనం స్వాధీనం**




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/ ఘట్కేసర్:నారపల్లి,ఆగస్టు18:** గంజాయి తరలిస్తున్న వ్యక్తి నీ ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఘట్కేసర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జూపల్లి రవి తెలిపిన వివరాల ప్రకారం..ఒడిస్సా కు చెందిన ఎ1 కిషోర్ మాలిక్ (31) ఎ2 మహమ్మద్ అబ్దుల్ ముజీబ్ (27) ఒడిశా రాష్ట్రం నుంచి ఎండు గంజాయిని తరలిస్తున్నారని. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి చర్లపల్లి రైల్వే స్టేషన్ రోడ్‌లో ఒక వ్యక్తి అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు అదుపులోకి తీసుకున్న వ్యక్తి నుండి 4.900 కిలోల పొడి గంజాయి, ఒక సెల్ ఫోన్ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని అరెస్ట్ అయిన వ్యక్తిని రిమాండ్ కు తరలించామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జూపల్లి రవి తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.


# వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: సీపీ

**విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించి, నిబంధనలకు లోబడి నడుచుకోవాలని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు.**



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 18:** వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం అందించాలని సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో తెలిపారు. https://policeportal.tspolice. gov.in/index. htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సీపీ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుక



**అక్షర వేదం/మంథని,ఆగస్టు18:** సోమవారం రోజున మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మొఘలు సామ్రాజ్య నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు అని అన్నారు. మొఘలు రాజులు విధించినటువంటి పన్నులు హింసించిన తీరుపై సర్దార్ పాపన్న తిరుగుబాటు చేయడం జరిగిందని అన్నారు. బడుగు బలహీన వర్గాలను కలుపు కొని గోల్కొండ కోటపైన బహుజన జండా ఎగిరేసి గోల్కొండ కోటను ఆస్థానంగా ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట నుండి పరిపాలన చేయడం జరిగిందన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజు మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్,రాజిరెడ్డి, గట్టయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్, ఎరుకల సురేష్,పోగుల సాగర్, టి.రాజు,మాచిడి మోహన్,పోన్నం చంద్రయ్య,మాచిడి సదాశివ్,ఆరెళ్ళి మల్లయ్య, మాచిడి కిష్టయ్య,తాళ్లపల్లి సత్యనారాయణ,తాటి శ్రీదర్,తాటి శంకర్, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు...

# గోదారమ్మకు పూజలు నిర్వహించిన జువ్వడి కృష్ణారావు



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 18:** ఉత్తర తెలంగాణ ప్రాంతానికి వర ప్రధాయి ని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు సోమవారం గోదారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడం గోదావరి నది ఉధృత ప్రవాహం తో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది దీంతో వరద గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాం తానికి వదిలారు ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు కోరుట్ల నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి పోచంపాడు లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వద్ద గోదావరి మాత కు ప్రత్యేక పూజ లు నిర్వహించా రు అనంతరం బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణా రావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నా ల అంజిరెడ్డి మెట్ పల్లి కోరుట్ల బ్లా క్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు అ ల్లూరి మహేందర్రెడ్డి పెరుమళ్ళ స త్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పా ర్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ హఫీజ్ శ్రీనివాస్ కొమిరెడ్డి లింగా రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు

# పుట్టెడు దుఃఖంలోనూ.. కొడుకు నేత్రాలు దానం..!

**• కార్నియాలు దానం చేసి ఆదర్శంగా నిలిచిన కుటుంబం**





**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 18:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయ కాలనీలో నివాసం ఉంటున్న గంగాధరి రమేష్ – శోభారాణి దంపతులకు కూతురు శ్రావణి, కొడుకు సాయిసూర్య గౌడ్(25) సంతానం. రమేష్ ఆర్జీ1 ఏరియా స్టోర్ లో జనరల్ మజ్దూర్ గా పని చేస్తున్నాడు. సాయిసూర్య గౌడ్(25), హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ బ్యాంక్ లో ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన సాయిసూర్య, ఆదివారం ఇంట్లోని బాత్ రూమ్ లో పడిపోవడంతో, గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు తెలిపారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లింద్రులతోపాటు సోదరి, అమ్మమ్మ, మేనమామలు కోట రవిగౌడ్, నరేందర్, రఘు కుటుంబ సభ్యులు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి, సాయి సూర్య కార్నియాలను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. దీంతో సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే. ఎస్.వాసు ఆధ్వర్యంలో సోమవారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు.

# కొత్తకోటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

**అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**

**మూడవ రోజు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు**



**అక్షర వేదం/వనపర్తి/ఆగష్టు 18 :** శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారి దివ్య ఆశీస్సులతో కొత్తకోట పట్టణంలో రాఘవేంద్రస్వామి టేపుల్ దగ్గర శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా మూడవ రోజు ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి కొత్తకోట శాఖ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది కాలనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. శ్రీకృష్ణ భగవాన్ ఊరేగింపు కార్యక్రమంలో స్వామివారికి పూలు,కాయ, నీళ్ల స్వామివారికి సమర్పించడం జరిగిందిఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట కమిటీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,పురుషోత్తం, వెంకట్రాంరెడ్డి, బాలకృష్ణ,సురేష్ బద్రి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వీరుడు సర్వాయి పాపన్న గౌడ్: సిఎం రేవంత్ రెడ్డి

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**

**సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పలు మంత్రులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.**



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 18:** తెలంగాణ గౌరవాన్ని గగనాన్నంటించిన, సామాజిక సమానత్వానికి కరగూటిగా నిలిచిన ప్రజా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. హైదరాబాదులో నిర్వహించిన ముఖ్య వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలు శాఖల మంత్రులు, సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేకంగా హాజరై, పాపన్న ఆత్మగౌరవం, ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన అంకితభావం గురించి వివరించారు. బీసీల 42శాతం రిజర్వేషన్ల సాధనకుసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బీజేపీ పై పోరాడుతామని, మతం సాకుతో బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటోందన్నారు. 56 ఏళ్లుగా లేని మతం సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. రిజర్వేషన్ల సాధన పోరాటంలో బీసీలంతా కాంగ్రెస్ కు అండగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# చెంగిచర్లలో ఘనంగా గోర్ బంజారా తీజ్ ఉత్సవాలు

**● 9 రోజులుగా బంజారాల అట, పాటలతో సందడి ● కేసుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోర్ బంజారా అసోసియేషన్ ఫౌండర్, మంజిలాల్ దారావత్.**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి:మేడిపల్లి: చెంగిచెర్ల,ఆగస్టు18:** ప్రతిష్టత్మకంగా ప్రారంభమైన బంజారా తీజ్ ఉత్సవాలు బోడుప్పల్,చెంగిచర్ల లో 2వ డివిజన్ బస్ డిపో ప్రక్కన, 09 రోజులు ఘనంగా భక్తిశ్రద్దలతో శ్రీ శ్రీ మేరమా భవాని మారియు సద్గురు సేవాలాల్ మహారాజ్ లతపస్సు చేసిన బంజారా బాలికలు. వారి కుటుంబ సభ్యులు వందల సంఖ్యలో పాల్గొని ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. తీజ్ ప్రఖ్యత.. మనిషి జీవితం ఎలా అమ్మ కడుపులో పెరిగి భూమి మీద జన్మించి నట్టు..మరణం వరకు...అమ్మాయి లకు మంచి భర్త రావాలి అని.. పూర్వంలో.. పార్వతి హార్మలిక వ్రతం చేసి.. శివుడు ను దక్కించి నట్టు..తీజ్ ఎంత పచ్చ గా వస్తే మన ఆయురారోగ్యాలు... వర్షాలు బాగా వస్తుంది అని... భూమి మీద ఉన్న ప్రాణులు అందరికి మంచి జరుగుతుంది అని సంకేతం... ఇన్ని గుణాలు కల్గిన గోర్ బంజారా పండుగ తీజ్....పట్టణంలో తమ ఐక్యతను, ఉనికిని చాటుకుంటున్నారు బంజారా సంప్రదాయ పద్ధతిలో అట పాటలతో సంస్కృతిక కార్యక్రమలతో సందడిగా చేసారు ముఖ్యంగా చెంగిచర్ల లో నిర్వహించినా బంజారా తీజ్ ఉత్సవాలు ఇతర కులాల వారు సైతం ఉత్సహవాల్లో పాల్గొన్నాడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త శ్రావతి కిషోర్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్,భూక్యా రాంరెడ్డి నాయక్ ఐపీఎస్, భూక్యా సుమన్ నాయక్, కొత్త సుశాంత్ గౌడ్, కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివ శంకర్ ,శ్రీలతా భద్రు నాయక్, మరియు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బంజారా నాయకులు బాణావత్ రవి, బాణావత్ రమేష్, భూక్యా జీవన్ నాయక్, ఇంద్రవత్ భద్రు, అంగోతు వేంకటేశ్వర్లు, శ్రీనివాస్, రవీందర్, శాంతి, మంగ బాయి,సుగుణ బాయి, సరోజ బాయి, బంజారా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖనికి చేరిన యుద్ధ వీరుల 'మట్టి కలశ' యాత్ర

**● ఘనంగా స్వాగతం పలికిన యాదవులు..!**



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 18:** భారత్ చైనా యుద్ధంలో యాదవ సైనికులు ధైర్యసహసాలు ప్రదర్శించి అమరులైన యాదవుల మట్టిని కలశం తో సైనికులు దేశ యాత్రను చేపట్టారు. సోమవారం ఈ యాత్ర గోదావరిఖనికి చేరింది.గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ టి జంక్షన్ వద్ద అమరులైన యాదవుల మట్టిని కలశం యాత్రకు యాదవులు ఘనంగా స్వాగతం పలికారు.1962లో జరిగిన చైనా భారత్ యుద్ధంలో వేలాదిమంది సైనికులను యాదవ యుద్ధ వీరుల (రేసంగుల్ వార్) చంపారని తెలిపారు. ఈ యుద్ధంలో చనిపోయిన యాదవుల మట్టిని కలశంలో తీసుకొని దేశయాత్ర చేపడుతున్నామని వారు తెలిపారు. రామగుండం నగరానికి యాదవ యుద్ధ వీరుల మట్టిని కలశం యాత్రకు యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెల్లి వారికి స్వాగతం పలికారు. గోదావరిఖనిలో అమరవీరుల త్యాగాలను ప్రజలకు వివరించారు. ఆర్మీలో ప్రత్యేకంగా యాదవుల రేజ్మెంట్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాతిపెల్లి రవి యాదవ్, మెండే లింగయ్య యాదవ్, బోయిన్ మల్లేష్ యాదవ్, పోచం యాదవ్, కొమ్ము కుమార్ యాదవ్, ఆర్కే యాదవ్, రాజన్న యాదవ్, చుక్కల శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అల్లూరి రవి కుమార్ యాదవ్, రేడియం శీను యాదవ్ సంఖ్యలో యాదవులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**● మరి కొన్ని రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు ● లోతట్టు ప్రాంత నివాసితులు జాగ్రత్తలు తీసుకోవాలి ● గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ● అత్యవసర సమయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి ● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 18:** జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు, వర దల నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధు లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగడా నికి వీలు లేకుండా అవసరమైన సహాయక చర్యలు, జాగ్రత్తలు తీ సుకోవాలని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరారు. మరి కొన్ని రోజుల పాటు భారీ వర్షాల నేపథ్యంలో సో మవారం పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటనను విడుదల చేశారు.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాలు, గ్రామా లు, గోదావరి పరివాహక ప్రాంతా ల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజ లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు అ వసరమైన ఏర్పాట్లు చేయాలని తె లిపారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయం లే కుండా చూసుకోవాలని కోరారు. ప్ర జలకు నిరంతరాయ విద్యుత్ సర ఫరా ఉండేలా చూడాలని తెలిపా రు. గ్రామాల్లో ఉదృతంగా ప్రవహిం చే వాగులు, నీటి వనరుల సమా చారం తెలుసుకొని, వాటికి సమీ పంలో ఉన్న రోడ్ల వంతెనలపై రాక పోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక అన్ని శాఖల అధికా రుల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు.అదే విధంగా ప్రాథమి క ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆ స్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యే లా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రు ల్లో అత్యవసర వైద్య సేవలను అం దుబాటులో ఉంచాలని కోరారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతి నకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరా రు. కాగా రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికా రులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఒకవేళ ఒకేసారి కుంభ వృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతా ల్లో వరదలు వచ్చే అవకాశం ఉం దని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో అలాం టి ప్రాంతాలను ముందుగానే గుర్తిం చి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలించేందుకు యం త్రాంగం సిద్ధం కావాలని సూచిం చారు. అంతే కాకుండా భారీ వర్షా లు కురుస్తున్న సమయంలో ప్రజ లు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, అత్యవ సరమైతే తప్పితే బయటకు వెళ్ళ కూడదని కోరారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదా రులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో ని వాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫర్స్ తాకవ ద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వే టకు ఎవరు వెళ్ళొద్దని సూచించా రు. రైతులు కరెంటు బావుల దగ్గరి కి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటిం చాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్ల కుండా జాగ్రత్తగా ఉండాలని కోరా రు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరి గిపడే ప్రమాదాలు ఉంటాయని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జా గ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవా లని సూచించారు.వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేం దుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ము ఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్ర త్తలు తీసుకోవాలని కోరారు. అత్య వసరమైతే, ఏదైనా సంఘటన జ రిగితే స్థానిక అధికారులకు సమా చారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు.అదే విధంగా శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతా ల నుండి వస్తున్న భారీ వరద నీటి కారణంగా ప్రాజెక్టు నిండి వరద గే ట్లు ఎత్తి గోదావరి నదిలోకి వదిలి పెట్టారని జిల్లాలో గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, అలాగే పశు వుల కాపర్లు, గొర్ల కాపరులు, చేప లు పట్టేవారు, రైతులు, సామాన్య ప్రజలు గోదావరి నదిని దాటే ప్ర యత్నాలు చేయవద్దని కోరారు.

# తొర్రూర్‌లో వందలాది విద్యార్థులతో భారీ ర్యాలీ

**● ఘనంగా ప్రారంభమైన విద్యార్థి పోరు గర్జన జీపు యాత్ర**







**అక్షర వేదం/తొర్రూరు:-ఆగష్టు 18:** తొర్రూర్ మండల కేంద్రంలో జీపు యాత్రను ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామర కిరణ్‌పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫ్రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్.ఎఫ్.ఐ నేతలు డిమాండ్ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు జిల్లా ఉపాధ్యక్షుడు సింహాద్రి మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్, గుండ్ల రాకేష్ కళ్యాణి ఆకాశ్,ఉదయ్, మహేష్,నవీన్ ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**● శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పల్లకిలో వస్తున్న చిన్ని కృష్ణయ్య ● ప్రబోధ సేవా సమితి వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లాలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రబోధ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు త్రైత సిద్ధాంతం వారు కమిటీ సభ్యులు పెద్దలు బంధుమిత్రులు పెద్దలు యువకులు అందరూ పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రీస్తు పూర్వము 3,228 సం" జూలై నెల 19వ తేదీన బహుళాష్టమి దినమున జన్మించాడు ఇప్పటికీ 5253 సంవత్సరంలు. శ్రీకృష్ణుడు భూమి మీద పుట్టారు శ్రీకృష్ణుని జన్మలో కూడా గొప్ప జ్ఞానం ఇమిడి ఉన్నదని శ్రీకృష్ణ పరమాత్మ యొక్క ర్యాలీలో చిన్నారులతో కోలాటాలు చిన్నారుల దాటాలు ఇలా ఎన్నో రకములుగా వేషధారులు చేస్తూ ఊరి ప్రజలతో ఎంతో గొప్పగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీకృష్ణుని నిజ భావమును గుర్తు చేసుకుంటూ భగవద్గీత శ్లోకములతో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పూర్తి చేయడం జరిగింది



# ఆదివాసులపై పాలకుల మారణకాండను ఆపివేయాలి



**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 18:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా.ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక" తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24 ఆగష్టున అంబేద్కర్ భవన్, హన్మకొండలో ఆదివాసి హక్కులు కార్పొరేటీకారణ, కగార్ హత్యాకాండ కాల్పుల విరమణ అంశంపై నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ అధ్యక్షతన బాతాళ రాజన్న భవన్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం నందు కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ చార్వాక (ఎస్ ఎస్ ఎఫ్), తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ( టి ఎస్ యు ఎస్) రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయినటువంటి జీవించే హక్కును సైతం పాలకులు కాల రాస్తున్నారని, స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ ఆదివాసీలు అభివృద్ధి మాత్రం చెందడం లేదన్నారు. ఇందుకు ప్రధాన కారణం పాలకుల వైఫల్యమే అని అన్నారు. మధ్య భారతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు, విద్యార్థి మేధావి మహిళా ప్రజా సంఘాల నాయకులు మరియు అన్ని వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు ఈనెల 24న జరగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టి పి ఎఫ్) భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, తెలంగాణ జన సమితి (టి జె ఎస్) జిల్లా అధ్యక్షులు రత్న కిరణ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు గడ్డం లావణ్య, తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దాసరి రమేష్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు సిలివేరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలో గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు



**అక్షర వేదం/కేసముద్రం:- ఆగష్టు 18:** హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించగా లిఉత్సవాలలో ఐఏఎస్ అధికారి చిరంజీవులు, కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, బాలరాజు గౌడ్, వివిధ సంఘాల రాష్ట్ర కన్వీనర్లు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.

# యూరియా అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ:మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 18:** సోమవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సీఎస్ రామ కృష్ణారావు, కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ డా గోపిలతో కలిసి యూరియా అమ్మకాలు, సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సిపిలు, ఎస్పిలు, వ్యవసాయ అధికారులతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయానికి కాకుండా ఇతర రంగాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్ ముందుగా ప్రారంభం కావడంతో పాటు అన్ని రకాల పంటలు ఒకేసారి సాగు చేయడం వల్ల యూరియా వినియోగం పెరిగి యూరియా అమ్మకాలు అధికంగా జరిగాయని తెలిపారు. మన రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా తక్కువ వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా ఎన్ని ఎకరాల్లో వరి సాగు జరిగింది, వ్యవసాయ అధికారులకు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరగాలని సూచించారు. ప్రయివేటు డీలర్లు, మార్క్ ఫెడ్, సహకార సంఘాల దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు జిల్లాలో యూరియా సరఫరా, ఇతర ఎరువులకు సంబంధించిన నివేదికలు పంపించాలన్నారు.జిల్లాలో యూరియా , ఇతర ఎరువుల సరఫరా గురించి ఏ రోజు కా రోజు తెలుసుకోవాలని తెలిపారు.గతః సంవత్సరంతో పోలిస్తే ఈ రోజు వరకు లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను ఎక్కువగా సరఫరా చేశామన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రతి రోజు పర్యవేక్షించాలని పేర్కొన్నారు.జిల్లాలో, మండలాల వారిగా ఉన్న యూరియా స్టాక్స్ గురించి పూర్తి నివేదిక ఇవ్వాలని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ అనుమతితో మాత్రమే మండలాలకు యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. రాబోయే 45 రోజులు వ్యవసాయ శాఖ అధికారులు పంట సాగు కాలం నుండి ఎంత యూరియా అవసరమో జిల్లా కలెక్టర్ కు తెలుపాలని సూచించారు. ప్రతి రోజు జిల్లాకు వచ్చే స్టాక్ వివరాలు కచ్చితంగా తెలపాలని, పంట సాగు ఆధారంగా యూరియా వినియోగించే విధముగా అవగహన కల్పించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని జిల్లాలకు ఎక్కువ మొత్తంలో యూరియా సరఫరా చేశామని, యూరియా పంపిణీలో కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. యూరియా వాడకం గురించి సైంటిస్టుల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ టీములను ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ టీములు ఆకస్మికంగా రిటైల్ షాపులు తనికీలు చేపట్టాలని తెలిపారు.రైతులకు చెందాల్సిన యూరియా బ్లాక్ చేస్తే అలాంటి వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో ఉన్న పరిశ్రమల జాబితా తయారు చేసుకుని పరిశ్రమలను ఆకస్మిక తనికి చేపట్టాలని తెలిపారు.పరిశ్రమలకు యూరియా సరఫరా చేసే రిటైల్ డీలర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.గవర్నెట్ ఆఫ్ ఇండియా వెబ్సైట్ లో గత నెలలో జిల్లాలో టాప్ 20 లో ఎక్కువ మొత్తం యూరియా కొనుగోలు చేసిన రైతులు గుర్తించి అతని భూమి వివరాలు గుర్తించాలని, దుర్వినియోగం కాకుండా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిని గుర్తించి పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. యూరియా ఎక్కువ అవసరం ఉన్న చోట నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని, డ్రోన్లు, బయో ఎరువులు వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎరువులు లభ్యతపై రైతులకు సంపూర్ణమైన సమాచారం అందించాలని వివరించారు.మీడియాకు సైతం పూర్తి సమాచారం అందించాలన్నారు.వచ్చే నాలుగు రోజులలో ఇతర దేశాల నుండి యూరియా మన దేశానికి రాబోతుందని, సమస్య తీరిపోతుందని రైతులు ఆందోళన పడొద్దని అన్నారు. సరిహద్దు జిల్లాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద తనికీలు చేపట్టాలని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో యూరియా లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు తనకు మండల వారిగా స్టాకు వివరాలపై నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుక



**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 18:** సామాజిక న్యాయం కోసంసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం, స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, అధికారులు గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోపిడి వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడని కొనియాడారు. దోపిడి, భూస్వాముల, పెత్తం దారి వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 17వ శతాబ్దంలోనే దోపిడి, భూస్వాముల పెత్తం దారి వ్యవస్థకు ఎదురు తిరిగిన గొప్ప బహుజన విప్లవకారుడు అన్నారు. గౌడ కుటుంబంలో పుట్టి వివిధ కులాలకు చెందిన 12 మంది స్నేహితులతో సైన్యాన్ని స్థాపించి 12 మంది నుండి 12 వేల మంది సైనికులను తయారు చేసి గోల్కొండ కోటపై యుద్ధం చేసి గోల్కొండ కోటలో జెండా ఎగరేసిన గొప్పవీరుడని అన్నారు. ప్రజలలో సమానత్వం, ధైర్యం, దేశభక్తిని పెంపొందించేలా కృషి చేసిన పాపన్న జీవితాన్ని నేటి ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని, అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన శుభాశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, గౌడ సంగం జిల్లా అధ్యక్షులు పభాకర్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, గౌడ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి ఉత్సవాలు



**అక్షర వేదం/మరిపెడ :-ఆగష్టు 18:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండె పూడి గ్రామం కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండా గాని మధుసూదన్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి, బలుగు బలహీన వర్గాల బహుజనుల హక్కుల కోసం పోరాటం ఆయన తెలియజేశారు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న రఘునాథపాలెం గ్రామం నుండి మొదలుకొని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, పాపన్న గౌడ్ మహారాజు దాదాపు 20 కోటలనూ నిర్మించాలని తెలియజేశారు, 12 మందితో మొదలుపెట్టిన తన సైన్యం ఒక గెరిల్లా సైన్యం లాగా 12,000 మందితో విస్తరింప చేశాడని తెలియజేశారు, సర్వాయి పాపన్న లాంటి రాజుల్ని మనం ఈరోజుల్లో ఎంతో స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు, ఈ సమాజంలో ఎంతోమంది పుడుతూ ఉంటారు చనిపోతూ ఉంటారు కానీ పాపన్నలాంటి మహానుభావుల్ని ప్రతి సంవత్సరం మనం ఘనంగా జయంతి వర్ధంతిలను నిర్వహించి పాపనస్ఫూర్తితో నూతన బహుజన సమాజాన్ని నిర్మించాలని చెప్పేసి వారు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కేజీ కేసు మండల నాయకులు రేఖ శ్రీనివాస్ , గౌడ పెద్దలు సుధాకర్ , గ్రామ పెద్ద గౌడ్ బోడపట్ల రవి , కందాల రమేష్, రేఖ వెంకన్న బయ్య పిచ్చయ్య భయ్యా పాపారావు రేఖ నరేష్ సోమ గాని శ్రీనివాస్ గుండ గాని యాదగిరి బోడపట్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు

# ఐజలోనే అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఏర్పాటు చేయాలి

- **బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**




**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 18:** అలంపూర్ నియోజకవర్గానికి మంజూరైన ఆధునిక టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) కు స్థలం సేకరణ కోసం ప్రయత్నాలు జరుగుతున్న సందర్భంగా ఐజ మండల కేంద్రంలోనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందించిన బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ..ఇప్పటివరకు ఐజ మండల కేంద్రంలో ఐటిఐ కాలేజ్ లేకపోవడం చాలా మంది విద్యార్థులకు సాంకేతిక విద్య దూరం అవుతున్నది.ఈ మండలం చాలా పెద్దది. ప్రతి సంవత్సరం దాదాపు 2000 పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పటివరకు ఈ మండల కేంద్రంలో ఐటిఐ కాలేజీ లేకపోవడం వల్ల స్థానిక యువతకు సాంకేతిక విద్య నైపుణ్య శిక్షణ దూరమవుతున్నది.కాబట్టి తక్షణమే నియోజకవర్గానికి మంజూరైనటువంటి ఏటిసి సెంటర్ ను ఐజ మండల కేంద్రంలోనే నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీనివలన విద్యార్థులలో నైపుణ్యాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేస్తేనే యువతకు సాంకేతిక విద్య నైపుణ్య శిక్షణ అందుతుంది అని అన్నారు.ఐటిఐ ఏటిసి సెంటర్ ఐజ మండల కేంద్రం లో లేకపోవడం వల్ల విద్యార్థుల్లో శిక్షణ నైపుణ్యాలు లేకుండా పోతున్నాయని అన్నారు.అలంపూర్ నియోజక వర్గానికి మంజూరైన ఏటీసీ సెంటర్ ను ఐజ మండలం కేంద్రంలో ఏర్పాటు చేస్తే యువతకు ఆధునిక పరిజ్ఞానంతో పాటు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మరియు ఉపాధి అవకాశాలు దొరకడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.కాబట్టి తక్షణమే నియోజకవర్గానికి ఏర్పాటైనటువంటి ఏటీసీని ఐజ మండల కేంద్రంలోని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాధవ్, మహేష్ తదితరులు ఉన్నారు.

# పారహాస్కుల సంఘం నేతపై దాడి



**అక్షర వేదం/మల్దకల్ ప్రతినిధి ఆగస్ట్ 18:** గద్వాల్ జిల్లా కేంద్రంలో పారహాస్కుల సంఘం నేత ఎలుకురు మహేష్పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే సహచరులు ఆయనను బైక్పై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం మహేష్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. దాడి వెనుక కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. హత్యాయత్నం నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళ సంఘం స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- **జైపూర్ తహసీల్దార్కు వినతిపత్రం సమర్పించిన 300 మహిళ సభ్యులు ఎంక్వైరీ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణ**



**అక్షర వేదం/జైపూర్, ఆగస్టు 18:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని గ్రామ సంఘం స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సుమారు 300 మంది స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యులు తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సమాఖ్య సంఘం అధ్యక్షురాలు మద్దుల సునీత, ప్రధాన కార్యదర్శి టి. జోష్ణ, కోశాధికారి దీపిక, సభ్యులు శకుంతల, రఫియా, పద్మ, సత్యవతి, భాగ్య, సింధు, తార, లావణ్య తదితరులు మాట్లాడుతుగతంలో మహిళల సమావేశాల కోసం అప్పటి ఎమ్మెల్యే ఆదేశాలతో తహసీల్దార్ గ్రామ సంఘానికి స్థలం కేటాయించారని, కానీ ఇప్పుడు స్థానికేతరులు దానిని ఆక్రమించి అమ్మకానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా, సర్వే నంబర్ 152లో లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాలను కొంతమంది నేతలు, వ్యక్తులు 10 గుంటల చొప్పున ఆక్రమించి బంధువులకు విక్రయించారని వారు వాపోయారు. తహసీల్దార్ ఎంక్వైరీ పేరుతో కాలయాపన చేస్తూ, మహిళల వినతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరు నెలల్లో ఇల్లు నిర్మించకపోతే భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానిదే అని గుర్తుచేస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా జైపూర్ గ్రామ సంఘ స్థలంలోనే మహిళా ఇందిరా భవన్ నిర్మాణం చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావాలని మహిళా సంఘాలు విజ్ఞప్తి చేశాయి.

# 20న చెన్నూర్కి పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ రాక



**అక్షర వేదం/చెన్నూరు ఆగష్టు 18:** చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో ఎం ఆర్ పీ స్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ మాట్లాడుతూఈ నెల చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో వికలాంగులకు 6000/- రూ పెంచాలని, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత, నేత, బీడీ కార్మికులకు మరియు నూతన ఫించన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 4000/- రూ పెన్షన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని పెన్షన్ దారుల తరుపున ప్రభుత్వం పైన ఒత్తిడీ తేవడం కోసం 20న చెన్నూర్ నియోజకవర్గ సదస్సుకు ముఖ్య అతిథిగ ఎం ఆర్ పీ స్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు రావడం జరుగుతుంది. కావున ఇట్టి సమావేశానికి గ్రామాల్లో ఉన్న పెన్షన్స్ దారులందరు, నియోజకవర్గం లో అన్ని రకాల పెన్షన్ దారులు రావాలని పిలువు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో. చెన్నూరి సమ్మయ్య మాదిగ ఎం ఆర్ పీస్ జిల్లా అధ్యక్షులు, చెన్నూర్ మండల ఇంచార్జి జీడి సారంగం మాదిగ, కోటపల్లి మండల ఇంచార్జి రసపాక మల్లేష్ మాదిగ, చెన్నూరి శ్రీనివాస్ మాదిగ, చకినారపు మల్లేష్ మాదిగ, వేముల రమేష్ మాదిగ, తగరం చిరంజీవి మాదిగ, వి హెచ్ పీస్ మండల అధ్యక్షులు అడ్డూరి సమ్మయ్య మాదిగ, వి హెచ్ పీస్ నాయకులు జాకీర్ , రాజమళ్ళు, రాజేష్, బన్నీలాల్, తగరం శ్రీనివాస మాదిగ, జిల్లపల్లి సుగుణాకర్ మాదిగ, సుందిల్ల రాజబాపు మాదిగ, జంగపల్లి పొన్నం మాదిగ, వడ్లకొండ జితేందర్ మాదిగ, మారపాక సంపత్ మాదిగ.

# ప్రజలకోసం,కార్యకర్తల కోసం ఎన్ని కేసులైన, జైలుకైన రెడీ నువ్వు రెడీనా మంత్రి వివేక్

**అక్షర వేదం/చెన్నూరు మంచిర్యాల జిల్లా ఆగస్టు 18:** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం లోని బిఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల పై పెట్టిన కేసులు అన్ని కక్షపూరితంగా పెట్టిన కేసులే అని అందులో ఎక్కడ కూడ మా నాయకులు కార్యకర్తలు తప్పు చెయ్యలేదని, ఒక్క వేల తప్పులు ఉంటే వారి తరఫున నేను జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని అదే కక్షపూరిత/అబద్ధపు కేసులు అని తేలితే నువ్వు జైలుకెళ్తావా మంత్రి వివేక్ వెంకటస్వామి. చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్



## పింఛన్ల పెంపు లక్ష్య సాధన దిశగా అడుగులు: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**అనగారిన పేదలకు అండగా నిగ్గు తేల్చి ప్రభుత్వాన్ని నిలదీసి పోరాడి సాధించే వరకు ఆగదు ఈ మందకృష్ణ మాదిగ పోరాటం**



**అక్షర వేదం /స్పెషల్ స్టోరీ:-ఆగష్టు 18:** కాళ్లుసేతులు లేక కష్టాలుపడుతుంటే కళ్ళుబోయి బ్రతుకంత సీకటైపోతుంటేభర్త సచ్చి బ్రతుకు భారమైపోతుంటే కొడుకుకోడళ్లు ఉండి గంజిపోయాకపొతే బ్రతుకు ఎల్లదీయనిక బహుగండం అవుతుంటేఅన్న మంద కృష్ణ మాదిగ అన్న పోరాడి ఇప్పిచ్చిన పింఛను ఇపుడు వికలాంగులుకు వృద్దులకు ఆసరాగా నిలిచినిది...ఆత్మ గౌరవం నిలిపినిది ....కార్పొరేట్ దవాఖాన కెల్లాలేకగుండె సిల్లులుపడి కూలిన పసి కూనలుఆపరేషన్ లేక ఆగిన గుండెలు అయ్యో దేవుడా అని ఏడ్చిన తల్లులుఏ దిక్కు లేనోళ్లకు దేవుడో లే దిక్కాయిూ మంద కృష్ణమాదిగ అన్న పోరాడితే పుట్టిన ఆరోగ్య శ్రీ ఈ రోజు ఎన్నో ప్రాణాలు కి బిక్ష పెట్టింది.జయహెూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న .

## రెడ్డీస్ కాలనీ అధ్యక్షులుగా శశి ప్రీతం యాదవ్

**- ఏకగ్రీవంగా రెండోసారి అధ్యక్షునిగా శశి ప్రీతం యాదవ్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: బోడుప్పల్, ఆగస్టు18:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెడ్డీస్ కాలనీ కి శుక్రవారం నాడు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా శశిప్రీతం యాదవ్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా శశిప్రీతం యాదవ్ మాట్లాడుతూ నన్ను రెండవసారి కాలనీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలిన వాసులకు ధన్యవాదాలు తెలిపారు. కాలనీలో ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.కాలనీ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసు తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డు సేవా నగర్‌ను పరిశీలన చేసిన మరిపెడ కమిషనర్

**అక్షర వేదం/మరిపెడ:-ఆగష్టు 18:**మున్సిపాలిటీలో 14వ వార్డు సేవా నగర్‌ను పరిశీలన చేసిన మరిపెడ కమిషనర్ ఆర్ విజయనంద్, వార్డు ఆఫీసర్ జి శ్రీనివాస్, పదో వార్డ్ ఆఫీసర్ శివారెడ్డి, వారితోపాటు కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్,యువ నాయకులు అక్కినపల్లి వెంకట్ సాయి, మాజీ కోఆప్షన్ నెంబర్ మక్బుద్, ముల్క అన్వేష్ రెంటాల శీను,లింగమూర్తి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## మూడు శాతాబ్దాలు సింగరేణి సేవలో డైరెక్టర్ (ఈ,ఎం) సత్యనారాయణరావుకు ఘన సన్మానం



**అక్షర వేదం/జైపూర్, ఆగస్టు 18:** సింగరేణి కాలరీస్ కంపెనీలో 39 ఏళ్లపాటు అంకితభావంతో సేవలం దించిన డైరెక్టర్ (ఈ, ఎం) శ్రీ డి. సత్యనారాయణరావు ఈ నెల 31న పదవీ విరమణకు సిద్ధమవుతుండగా, ఆయన సేవలను గుర్తించి ఎస్టిపిపి అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఎస్టిపిపి పరిపాల నా భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి, జిఎం శ్రీ కే. శ్రీనివాసులు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ 1986లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా సింగరేణి సేవలో చేరిన సత్యనారాయణరావు, క్రమంగా అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్ మైన్స్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించి డైరెక్టర్ హెూదాకు ఎదిగారని అన్నారు. మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్, కాంట్రాక్టుల నిర్వహణలోనూ ఆయన విశేషమైన కృషి చేశారని గుర్తుచేశారు.తదుపరి ఈడి చిరంజీవి మాట్లాడుతూ వారి నాయకత్వంలో 2%ఇ%600 మెగావాట్ల ఎస్టిపిపి అత్యాధునిక సాంకేతికతతో ముందడుగు వేసిందని, 245.5 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. ఫ్లై యాష్ వినియోగం, ఇంధన సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణలో సాధించిన విజయాలకు గాను సింగరేణి 55 జాతీయ అవార్డులు అందుకుందని వివరించారు.అలాగే 2022-23లో దేశంలోని అన్ని థర్మల్ పవర్ ప్లాంట్లలోకెల్లా ఎస్టిపిపి ఉత్తమ పి ఎల్ ఎఫ్ సాధించడంలో సత్యనారాయణరావు కృషి విశేషమని ప్రశంసించారు.కార్యక్రమంలో బిసి, ఎస్సి, ఎస్టి అసోసియేషన్ నాయకులు, పలువురు సంఘాల ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని సన్మానం చేశారు.

## మాకు అందిస్తున్న సహకారం... అభినందనీయం..!!


**● కొత్త కమిటీ ఆధ్వర్యంలో తొలి కార్యక్రమం...!! ● ఘన సత్కారం**



**అక్షర వేదం/మహబూబాబాద్ :-ఆగష్టు 18:**ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో) రాజేంద్రప్రసాద్‌ను సత్కరించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి.డబ్ల్యూ.జె.ఎ) మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గం...మీ సేవలకు ఈ అవార్డు సరైన గుర్తింపు. మీరు మీడియా మిత్రులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ..,అని కొనియాడిన జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్. అనంతరం.., తమ విధి నిర్వహణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని చెప్పి టి.డబ్ల్యూ.జె.ఎ నూతన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపిన డీపీఆర్వో

## ఉల్లాస్ కార్యక్రమం మహిళా చైతన్యానికి వరం లాంటిది

**● కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి జి.బాబు**



**అక్షర వేదం/హనుమకొండ:** ఉల్లాస్ కార్యక్రమ సమావేశం మండల విద్యాధికారి కె. శ్రీధర్ అధ్యక్షతన తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ నందు జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాధికారి అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ మండలంలో నిరక్ష రాస్యత గల మహిళలు స్వయం సహాయ సంఘాల యందు సర్వే ద్వారా 2742 మంది ఉన్నారని గుర్తించి వీరికి ఆయా గ్రామం పంచాయతీలలో గుర్తించిన వాలంటీ టీచర్స్ మూడు నెలల పాటు వారికి శిక్షణను అందించి, వారిని అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. మూడు నెలల తర్వాత వారికి పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి ప్రమాణ పత్రము అందించడం జరుగుతుందన్నారు. వారికీ శిక్షణ ఇచ్చేందుకోసం నేడు టీచర్స్ మరియు వాలంటీర్ టీచర్స్ లకు నేడు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి నట్లు తెలిపారు.ఈ శిక్షణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి జి బాబు మాట్లాడుతూ మహిళా స్వావలంబన, అభివృద్ధి, చైతన్యం, కుటుంబం బాగు పడాలంటే మహిళలు విద్యావంతులు కావాలన్నారు. దానికి ఉల్లాస్ న్యూ ఇండియా లిటరసి కార్యక్రమం ఒక వరం లాంటిది అన్నారు. ఐ కె పి ఎ పి ఎం లలితా దేవి మాట్లాడుతూ స్వయం సహాయక గ్రూపులలోని మహిళలందరూ అక్షరాస్యత సాధించాలన్నారు.శిక్షణ నివ్వడానికి ఆర్పీలుగా వి రవీందర్ రెడ్డి, ఎం సువర్ణలు వ్యవహరించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి శిక్షణ పొందేందుకు టీచర్స్ ప్రతాపగిరి శ్రీనివాస్, టి వీరాస్వామి, ఆర్.రాజగోపాల్, టి. విశ్వనాథం, అన్నయ్య, భాస్కర్, చారి, మాదవి, ముత్యాల రఘుపతి తదితర ఉపాధ్యాయులు, వివిధ గ్రామ పంచేయతీల నుండి వివో లు, వి ఎ లు, సి ఆర్పీలు సుభాష్, శ్రీనివాస్ ఎం. ఐ.ఎస్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుక



**అక్షర వేదం/మంథని,ఆగస్టు18:** బహుజన వర్గాలకు పోరాట స్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.నవాబులను ఓడించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సోమవారం రోజున మంథనిలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 375 ఏండ్ల క్రితమే సర్వాయి పాపన్న గొప్ప సందేశం ఇచ్చారని గుర్తు చేశారు.ఆనాడు ఖిలాసాపూర్ కేంద్రంగా పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ ఖిలా ఎక్కి రాజుల పరిపాలనను అంతమొందించి ఏడు నెలలు రాజ్యం ఏలాడని ఆయన వివరించారు.తెలంగాణ ఉద్యమం మూలంగానే అనేక మంది మహనీయులు వెలుగులోకి వచ్చారని అన్నారు.చాకలి ఐలమ్మ, కొమురంభీం,దొడ్డి కొమురయ్య,సర్వాయి పాపన్న లాంటి మహనీయులను స్మరించుకోవడానికి ఉద్యమమే కారణం అన్నారు.మహనీయుల స్ఫూర్తితో తెలంగాణాన్ని ఏలా సాధించుకున్నామో అదే స్ఫూర్తితో గోల్కొండ ఖిల్లాను సర్వాయి పాపన్న ఏలాడన్నాడు.సర్వాయి పాపన్న వారసుడిగా మంథనిలో సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తాను మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుతున్నానని తెలిపారు.

## రైతులకు యూరియా ఇబ్బంది లేకుండా చూడాలి:గద్వాల్ కలెక్టర్




**అక్షర వేదం/గద్వాల్, ప్రతినిధి ఆగస్టు 18 :** జిల్లాలో యూరియా నిల్వను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఎరువులను సమయానికి అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. సోమవారం, జిల్లా కేంద్రంలోని ఐజా రోడ్డులోని కొండపల్లి సమీపంలో ఉన్న సి.ఐ.ఎల్. ప్రైవేట్ లిమిటెడ్ యూరియా గోదాంను కలెక్టర్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాములో నిల్వ ఉన్న యూరియా బస్తాలను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సమయానికి ఎరువులు అందేలా గోదాంల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని స్పష్టం చేశారు. గోదాంలలో నిల్వ ఉంచిన ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ చేయాలని, వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్న ఆయన, యూరియా పంపిణీ ప్రభుత్వ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా జరుగుతోందని తెలిపారు. రైతులు తమ అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో యూరియా కృత్రిమ కొరత తలెత్తకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, మండల వ్యవసాయాధికారి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలోని వార్ధా జిల్లా, సేవాగ్రామ్ గాంధీ ఆశ్రమం

**● సత్య శోధన స్థలంను సందర్శించిన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్.రాంచంధ్రునాయక్**



**అక్షర వేదం/డోర్నకల్, మహబూబాబాద్ జిల్లా :-ఆగష్టు 18:** సమాజంలో మానవ విలువలను, సత్యాన్ని, అహింసను ఆచరణలో నిలబెట్టే వేదికగా సేవాగ్రామ్ గాంధీ ఆశ్రమం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. నేటి రాజకీయ వ్యవస్థను ప్రజలకు అవసరమైన రీతిలో సామాజిక స్పృహతో కూడిన రాజకీయ తాత్వికతను అనుసంధానం చేయడానికి ఇది ఒక మార్గదర్శక స్థావరంగా నిలుస్తోంది.ఈ సందర్భంలో ఆశ్రమంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ , రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ , రాష్ట్ర నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్ పాల్గొని యోగ సాధనలో భాగమయ్యారు.రామచంద్రనాయక్ మాట్లాడుతూ, "వార్ధా సేవాగ్రామ్ గాంధీ ఆశ్రమం ఒక సత్య శోధన స్థలం. మహాత్మా గాంధీ ఆచరించిన సత్యం, అహింస, శ్రమదానం వంటి విలువలు నేటి తరానికి మార్గదర్శకం. సమాజ అభ్యున్నతికి గాంధీ తాత్వికత ఎంతో అవసరం. ప్రజల్లో శారీరక-మానసిక ఆరోగ్యానికి యోగ సాధన కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి ఒక్కరూ యోగాన్ని రోజువారీ జీవనశైలిలో భాగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు.



# గణేష్ మండపాల నిర్వహణలో భద్రత, నియమ నిబంధనలు తప్పనిసరి

**భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.**

**జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్**




**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 18:** జిల్లాలో గణేష్ మండపం నిర్వహణకు మండపాల నిర్వహకులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal. tspolice.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు , ఐపీఎస్ తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. **గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు:** 1.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. 2.ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. 3.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. 4.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. 5.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. 6.మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. 7.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. 8.మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేను ఏర్పాటు చేయరాదు. 9.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. 10.భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. 11.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేయాలి. 12.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం. 13.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. 14. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులను లేదా Dial 100 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**● తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల మరిపెడ బంగ్లా నందు పోలీస్ వారి అవగాహన సదస్సు" ● సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి**

**అక్షర వేదం/మరిపెడ:-ఆగష్టు 18:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా మహిళల, విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం ను లేదా పోలీసులను సంప్రదించాలని షీ టీం ఎస్సై సునంద మరియు మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ఐ కోటేశ్వరరావు సంయుక్తంగా పోలీస్ కళాబృందంతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా లోని తెలంగాణ గిరిజన సంక్షేమం గురుకుల బాలుర పాఠశాల అండ్ కళాశాల నందు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ సునందగారు మాట్లాడుతూవిద్యార్థులకు మహిళా రక్షణ షీ టీమ్స్ , ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, భరోసా, హ్యూమన్ ట్రాఫికింగ్ మూఢనమ్మకాలు మరియు బాల్య వివాహాలు మైనర్ డ్రైవింగ్ ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని,ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటాయని సూచించారు. మహిళలను, యువతులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనర్ బాలికలపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.మహిళలు యువతలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్స్ లేదా పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. వేధింపులపై నేరుగా సంప్రదించలేనివారు షి టీం నెంబర్ 871 2656 935 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, ప్రస్తుతం మహిళలపై వేధింపులు అగయిత్యాలు, ఆర్థిక నేరాలు సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణ పట్టుదల ఓపికతో కష్టపడితే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. చదువుకునే యుక్త వయసులో యువత ప్రలోభాలకు ,ఆకర్షణలకు గురై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పులు చేసే ముందు మీ తల్లిదండ్రులకు కష్టాలను గుర్తు తెచ్చుకోవాలని కోరారు. తల్లిదండ్రులను అర్థం చేసుకొని గౌరవిస్తూ వారి యొక్క కలలను నెరవేరుస్తూ,ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.మహబూబాబాద్ పోలీస్ కళాబృందం వారి యొక్క పాటలు మరియు మ్యాజిక్ షో ల ద్వారా విద్యార్థులకు మూఢనమ్మకాలు అంటరానితనం బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహేందర్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు మరియు పోలీస్ స్టాప్ జి శ్రీనివాస్, రాజశేఖర్,మహబూబాబాద్ పోలీస్ కళాజాత బృందం సభ్యులు సతీష్ కుమార్, తిరుపతి,పృథ్వీరాజ్, షీ టీం సిబ్బంది అరుణ పార్వతి రమేష్ సౌభాగ్య,భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య హ్యాండ్ టు యు మెన్ రాప్కింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ మాలోత్ సోమాజి అధ్యాపక బృందం మరియు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వైభవంగా గంగ తేప్పోత్సవం

**● వేడుకలకు హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ● కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బిజెపి సీనియర్ నేత బండారు దత్తాత్రేయ ● ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, దానం నాగేందర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ● తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ● మహీందర్ పూస నరసింహ ఆధ్వర్యంలో...**




**హైదరాబాద్, ఆగస్ట్ 18 (అక్షర వేదం) :** సంప్రదాయ మత్స్యకారులైన బెస్త గూండ్లల కుల దైవం గంగమ్మ తల్లి గంగ తేప్పోత్సవం రాష్ట్ర గంగపుత్ర సంఘాల అధ్యక్షులు గడప శ్రీహరి ఆధ్వర్యంలో హైదరాబాద్ మహా నగరంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చిన గంగపుత్ర కుల బందువులు, గంగపుత్ర రాష్ట్ర సంఘాల నాయకులు, మహిళా గంగపుత్ర సంఘాల నాయకులు, ప్రముఖ ప్రజా ప్రతినిధులు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఫిషరీస్ డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజి ఎంపి హనుమంత్ రావు, రాష్ట్ర అధ్యక్షులు మల్కు మహేందర్ బాబు బెస్త, ప్రధాన కార్యదర్శి పూస నరసింహ్మ బెస్త, రాష్ట్ర అధ్యక్షులు దీటి మల్లయ్య, రాష్ట్ర అధ్యక్షులు మంగళపెల్లి శంకర్, రాష్ట్ర అధ్యక్షులు దేశబోయిన రఘు, రాష్ట్ర యువజన అధ్యక్షులు ఏఎల్ మల్లయ్య సుధాకర్, నగర గంగపుత్ర సంఘం అధ్యక్షులు చాట్ల సదానంద్ వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు మహిళ అధ్యక్షురాలు కొప్పు పద్మ వారి కార్యవర్గం, యువకులు విద్యార్థులు విద్యావేత్తలు ప్రోపెసర్లు వ్యాపార వేత్తలు వృత్తి దారులు మత్స్య సోసైటీల అధ్యక్షులు వేల సంఖ్యలో తరలి వచ్చి గంగ పుత్రుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లికి బోనమెత్తి తెప్ప సమర్పణ చేయుటకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గంగపుత్రులు, గంగ పుత్రికలు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు. ఖైరతాబాద్ గంగపుత్ర సంఘం ప్రాంగణం నుండి మొదలైన గంగతేప్పోత్సవ వేడుక ఏడు గుళ్ళ గుడి నుండి ఐదు వందల బోనాలతో గంగపుత్ర మహిళలు శోభాయమానంగా మొదలైన శోభాయాత్ర శివ సత్తుల నృత్యాలాతో, పోతారాజుల విన్యాసాలతో, వల గొడుగు శోభతో అంగరంగ వైభవంగా జై గంగమ్మ తల్లి, జై గంగ పుత్ర నినాదాలతో రోడ్లన్నీ ఇసుక పోస్తే రాలానంత గంగపుత్రులతో ఖైరతాబాద్ బడా గణేష్ వినాయకుని మండపం మీదుగా నెక్లేస్ రోడ్డు లోని గంగమ్మ దేవాలయంకు పెద్ద ఎత్తున వివిధ జిల్లాల నుండి వచ్చిన భక్తులతో శోభాయాత్ర కళ్ళు చెదిరేలా జరిగింది. గంగమ్మ గుడి వద్ద పూజ కార్యక్రమం, తెప్ప సమర్పణ భక్తి శ్రద్ధలతో గంగపుత్రులు సమర్పించుకున్నారు.

# ఒక్కో బస్తా రూ.320 నుంచి రూ.340 వరకు విక్రయం

**● అంతపెట్టి కొనలేమని పీఏసీఎస్ కార్యాలయం రైతుల ధర్నా**
**● అక్కడ అరకొరగా సరఫరా.. ఇండెంట్ పెట్టినా రాలేదని సమాధానం**
**● బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా ● మండల అధ్యక్షులు సతీష్**

**అక్షర వేదం/నరసింహులపేట ఆగష్టు 18:** మండల కేంద్రానికి గత పది రోజుల నుండి యూరియా రావడంలేదని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా నిర్వహించినట్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సతీష్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియాను కొందరు అక్రమార్కులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఒక్కో బస్తా రూ.320 నుంచి రూ.340వరకు విక్రయిస్తున్నారు. రూ.266.50లకు విక్రయించాల్సిన బస్తాను ఇంత ధర పెట్టి కొనలేమని రైతులు పీఏపీఎస్‌లకు పరుగులు తీస్తున్నారు. అక్కడ అరకొరగా పంపిణీ చేయడంతో ఇది సరిపోదని సిబ్బందితో వాదనకు దిగుతున్నారు. ఇండెంట్ పెట్టాం వస్తుందని చెప్పడంతో పీఏపీఎస్‌ల వద్దే పడిగాపులు పడుతున్నారు.రెండు కట్టలే ఇస్తామనడంపై ఆగ్రహంమండలానికివచ్చిన యూరియాను గుట్టుచప్పుడు కాకుండా బ్లాక్ చేయడంతో రైతులు అధిక ధరలకు బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో కట్టను రూ.340, ఆపైన ధరకు కొనుగోలు చేయలేక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు పీఏసీఎస్ పరిదిలో 22 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో సుమారుగా 30వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ పీఏసీఎస్‌కు రైతులు యూరియా కావాలని వెళ్తే ఇండెంట్ పెట్టి చాలా రోజులైందని, ఇంతవరకు రాలేదని అక్కడి వెనుదిరుగుతున్నారు. యూరియా కోసం పీఏసీఎస్ వద్దకు వచ్చిన రైతులకు సమాధానం చెప్పలేకపోతున్నామని, ఇక్కడి డిమాండ్‌కు అనుగుణంగా యూరియాను తమ సొసైటీకి ఇవ్వాలని పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతులు యూరియా రైతులకు ఎందుకు




ఇవ్వమని సభ్యులు కోరుతున్నారు. ప్రతి వారం రోజుల నుండి రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల ఏఓ అధికారి స్పందించి పలు ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యనారాయణ తో పాటు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి: అదనపు కలెక్టర్



**అక్షర వేదం /మహబూబాబాద్ :-ఆగష్టు 18:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ , 375 వ జయంతి వేడుకలు అధికారికంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యు కె.అనిల్ కుమార్ తో హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ .. సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడని సామాన్య కుటుంబంలో పుట్టి , అతి గొప్ప స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారుకార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా గౌడ సంఘాల నాయకులు

# ఉద్యోగ మేళ



**అక్షర వేదం/మహబూబాబాద్:-ఆగస్ట్.18:** జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు మహబూబాబాద్ జిల్లాలో డెలివరీ బాయ్స్/ గర్ల్ గా పనిచేయుటకు పదవ తరగతి ఆ పైన చదివిన అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది:18.8.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్, బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఆసక్తి కల్గిన అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళా కు విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సందర్భంగా పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు హెచ్.ఆర్ యం.. భాస్కర్ ఫోన్ నెం. 9398991458 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

# బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్**




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: బోడుప్పల్,ఆగస్టు18 :** తెలంగాణ పోరాట యోధుడు, బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో పాపన్న చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి,మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ, “సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించిన పాపన్న, మొఘల్ చక్రవర్తులు, జాగీర్దార్ల నిరంకుశ పాలనను ఎదిరించిన అసామాన్యుడు” అని కొనియాడారు.స్థానిక నాయకులు, వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్న ఈ సందర్భంగా పాపన్న గౌడ్ కు ఘనమైన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,మాజీ కార్పొరేటర్లు దానగళ్ల యాదగిరి,సుమన్ నాయక్,చీరాల నర్సింహ, శ్రీధర్ గౌడ్, మరియు నత్తి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రేయసితో సీక్రెట్‌గా ఎంగేజ్‌మెంట్ చేసుకున్న సింగర్ రాహుల్ సిప్లిగంజ్

బిగ్ బాస్ సీజన్ 3 విన్నర్, ఆర్ఆర్ఆర్‌లోని 'నాటు నాటు' పాటతో ఆస్కార్ విజేతగా నిలిచిన రాహుల్ సిప్లిగంజ్ తన ప్రేయసి హరిణి రెడ్డితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ప్రస్తుతం వీరి ఎంగేజ్‌మెంట్ తాలూకు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. నిన్న వీరి ఎంగేజ్‌మెంట్ హైదరాబాద్‌లో కొంతమంది అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగినట్టు సమాచారం. అయితే, రాహుల్ సిప్లిగంజ్ ప్రతి చిన్న విషయాన్ని కూడా అభిమానులతో షేర్ చేసుకుంటూ ఉంటాడు. కానీ, తన జీవితంలో ఇంత ముఖ్యమైన వేడుకను మాత్రం చాలా సీక్రెట్‌గానే ఉంచడం హాట్ టాపిక్‌గా మారింది. రాహుల్ కానీ, అతని కుటుంబ సభ్యులెవరూ కూడా ఈ ఎంగేజ్‌మెంట్ ఫొటోలను అధికారికంగా విడుదల చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం బాగా వైరల్‌గా మారాయి. దీంతో పలువురు అభిమానులు, నెటిజన్లు రాహుల్ సిప్లిగంజ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.కాగా, రాహుల్‌కు కాబోయే అర్ధాంగి హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. నిశ్చితార్థం సందర్భంగా రాహుల్- హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. మొత్తానికి ఈ జంట చూడముచ్చటగా ఉందంటూ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అలాగే తన పెళ్లిపై రాహుల్ అధికారిక ప్రకటన కోసం కూడా ఆయన ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఇదిలా ఉంటే... నాటు నాటు పాటతో ఆస్కార్ అవార్డ్ అందుకున్న రాహుల్ సిప్లిగంజ్‌కి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల చెక్‌ని అందించిన విషయం తెలిసిందే.


## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు

బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు.కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది.అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. టాక్సిక్ కోసం ఇప్పటికే పలు భాషల నుంచి స్టార్లను తీసుకోగా ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ నుంచి రుక్మిణి కూడా తోడైనట్టు తెలుస్తోంది. కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా లాంటి భారీ తారాగణంతో పాటూ రుక్మిణి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు.టాక్సిక్ లో రుక్మిణి నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ ఇంకా అధికారికంగా అనౌన్స్ చేయకపోయినప్పటికీ ఇప్పటికే ఈ సినిమా కోసం రుక్మిణి పలు షెడ్యూళ్ల షూటింగ్ ను కూడా పూర్తి చేశారని శాండిల్‌వుడ్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి. ఇంగ్లీష్, కన్నడ భాషల్లో సమాంతరంగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# రావు బహదూర్ టీజర్.. 'మహా' అద్భుతం..!

ఏదైనా సినిమా మీద ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసేదే టీజర్. ఫస్ట్ లుక్ టీజర్ తోనే ఆడియన్స్ ని ఎగ్జైట్ అయ్యేలా చేస్తే సినిమా కోసం వాళ్లే ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసేలా వెయిట్ చేస్తారు. ఐతే కమర్షియల్ సినిమాల్లో ఈ లెక్కలు ఎలా ఉన్నా ఒక ఎక్స్ పెరిమెంట్ సినిమాకు మాత్రం టీజరే మ్యాజిక్ చేస్తుంది. అలా ఆడియన్స్ ని ఎంగేజ్ చేసేలా వచ్చిన టీజర్ రావు బహదూర్. వెంకటేష్ మహా డైరెక్షన్ లో సత్యదేవ్ నటిస్తున్న ఈ సినిమా టీజర్ రిలీజైంది. ఈ టీజర్ చూస్తేనే ఎప్పుడెప్పుడు సినిమా చూసేద్దామా అన్నంత ఎగ్జైట్మెంట్ కలిగింది. ఇంతకీ టీజర్ విషయానికి వస్తే ఒక పెద్ద బంగ్లా.. అందులో ఒక వింత మనిషి.. అనుమానం పెనుభూతం అంటూ అతను ఒక కథ చెబుతుంటాడు. ఆ విజువల్స్, ఆ టేకింగ్, ఆ అప్పియరెన్స్ అంతా ఒక కొత్త క్రియేషన్ లా అనిపిస్తుంది. కేరాఫ్ కంచెరపాలెం నుంచి వెంకటేష్ మహా మీద అంచనాలు పెరిగాయి. నెక్స్ట్ ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా కూడా ఇంప్రెస్ చేసింది. ఇప్పుడు ఆ డైరెక్టర్ మహా అద్భుతంగా చేస్తున్న సినిమా రావు బహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ డిఫరెంట్ క్యారెక్టరైజేషన్ కూడా తన వర్సటాలిటీ చూపించేలా ఉంది.వెంకటేష్ మహా ఉగ్రరూపస్య.. రావు బహదూర్ సినిమాను %+వీదీ% ప్రొడక్షన్స్ బ్యానర్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు సమర్పిస్తున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్, %హాయా% మూవీస్ లో చింతా గోపాలకృష్ణా రెడ్డి, అనురాగ్ రెడ్డ్య, శరత్ చంద్ర ఈ సినిమా నిర్మిస్తున్నారు. సినిమాలో సత్యదేవ్ కి జతగా దీప థామస్ నటిస్తుంది. మరి టీజర్ తో ఇంప్రెస్ చేసిన ఈ సినిమా వెండితెర మీద ఎలాంటి అద్భుతాలు చేస్తుందో చూడాలి. సత్యదేవ్ తో వెంకటేష్ మహా ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా చేశాడు. ఆ సినిమా తర్వాత మళ్లీ వెంకటేష్ మహా రావు బహదూర్ చేస్తున్నాడు. ఈమధ్యనే కింగ్ డం సినిమాలో శివ రోల్ లో తన నటనతో మెప్పించాడు సత్యదేవ్. మంచి టాలెంట్ ఉన్న ఈ నటుడికి ఒక మంచి సినిమా పడితే బాగుంటుంది అనుకుంటున్న టైం లో రావు బహదూర్ టీజర్ షాక్ ఇచ్చింది.



## అడ్డాల శ్రీకాంత్ తో.. అబ్బవరం కిరణ్..!



టాలీవుడ్ యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం నూతన ఉత్సాహంతో సినిమాలు చేస్తున్నాడు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చిన కిరణ్ అబ్బవరం తన సత్తా చాటుతున్నాడు. అఫ్కోర్స్ కెరీర్ లో ఎత్తు పల్లాలు కామనే కానీ హీరోగా ఒక ఐడెంటిటీ సంపాదించడంలో సక్సెస్ అయ్యాడు. క ముందు వరకు కిరణ్ పని అయిపోయింది అనుకున్న వారికి క తో షాక్ ఇచ్చాడు. నెక్స్ట్ దిల్ రూబా టార్గెట్ మిస్ అయినా మళ్లీ కె ర్యాంప్ తో హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ కూడా ఇంప్రెస్ చేసింది.

ఇదిలాఉంటే కిరణ్ అబ్బవరం ఒక క్రేజీ కాంబినేషన్ ని సెట్ చేసుకున్నట్టు తెలుస్తుంది. నెక్స్ట్ అతను ఒక పాపులర్ డైరెక్టర్ తో సినిమా చేస్తున్నాడట. అతను ఎవరో కాదు శ్రీకాంత్ అడ్డాల. కొత్త బంగారు లోకం సినిమాతో తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ కొట్టాడు శ్రీకాంత్ అడ్డాల. అతను లాస్ట్ ఇయర్ పెదకాపు అంటూ ఒక అటెంప్ట్ చేశాడు. కానీ ఆ సినిమా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు.పెదకాపు సక్సెస్ అయ్యుంటే సీన్ వేరేలా ఉండేది కానీ అది ఫ్లాప్ అవ్వడంతో డైలమాలో పడ్డాడు శ్రీకాంత్ అడ్డాల. ఐతే రీసెంట్ గా అతను కిరణ్ అబ్బవరంకు ఒక స్టోరీ చెప్పాడట. ఆ కథ కిరణ్ కి నచ్చడంతో ప్రాజెక్ట్ కి ఓకే చెప్పారట. ఈ సినిమాలో రానా కూడా ఇన్వాల్వ్ అవుతున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాను రానా కో ప్రొడ్యూస్ చేస్తున్నారని టాక్. సో శ్రీకాంత్ అడ్డాల తో కిరణ్ అబ్బవరం సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని చెప్పొచ్చు.

## ఒకే ఈవెంట్‌లో మెరిసిన విజయ్-రష్మిక..

అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన వార్షిక 'ఇండియా డే పరేడ్' ఘనంగా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి ఏటా ఈ పరేడ్‌ను నిర్వహిస్తోంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన 'ఇండియా డే పరేడ్'ను ఈసారి కూడా అంతే ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొన్ని రోజులుగా ఈ జంట రిలేషన్‌లో ఉందంటూ పుకార్లు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయ్-రష్మిక తాలూకు న్యూయార్క్ పరేడ్ ఫొటోలు, వీడియోలు ఇప్పుడు మరోసారి నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక, ఈ జంట 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో కలిసి నటించిన విషయం తెలిసిందే. అయితే, త్వరలోనే రష్మిక, విజయ్ హీరోహీరోయిన్లుగా మరో మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకుడు రాహుల్ సంకృత్యాయన్ దర్శకత్వంలో మరోసారి ఈ జంట అభిమానులకు కనువిందు చేయనుందని సమాచారం. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుంది.



## హే భగవాన్ గ్లింప్స్.. నవ్వించడానికి

ముందు షార్ట్ ఫిలింస్ లో ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చిన సుహాస్ ఈమధ్య లీడ్ రోల్ సినిమాలు చేస్తూ సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగిస్తున్నాడు. లో బడ్జెట్ సినిమాలే అయినా మంచి కంటెంట్ తో వస్తున్న సుహాస్ సినిమాలు మంచి సక్సెస్ అందుకుంటున్నాయి. అఫ్కోర్స్ ఫ్లాపులు కూడా ఉన్నాయి. కానీ వాటిని సుహాస్ బ్యాలెన్స్ చేస్తున్న తీరు బాగుంది. ఈమధ్యనే ఓ భామ అయ్యో రామ సినిమాతో వచ్చిన సుహాస్ లేటెస్ట్ గా హే భగవాన్ అంటూ వస్తున్నాడు. సుహాస్ అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్.. హే భగవాన్ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాను త్రిషూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్ లో బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ మూవీని గోపీ అచర డైరెక్ట్ చేస్తున్నారు. సుహాస్ తో అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ లో నటించిన సుహాని నాగరం ఈ సినిమాలో సుహాస్ తో జత కడుతుంది. ఇక గ్లింప్స్ విషయానికి వస్తే సుహాస్ ఫ్యామిలీ ఒక బిజినెస్ చేస్తుంది. ఆ బిజినెస్ ఏంటన్నది చెప్పకుండా హీరోయిన్ ని పడేస్తాడు. తీరా హీరోయిన్ కి ఆ బిజినెస్ గురించి తెలిసి హీరోని అడుగుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏంటి.. ఇలాంటి బిజినెస్ కూడా చేస్తారా అని హీరోయిన్ ఎందుకు అడిగింది. బిజినెస్ గురించి అడిగితే సుహాస్ తండ్రి అదే మన వీకే నరేష్ చెప్పను బ్రదర్ అని ఎందుకు అన్నాడు. ఈ వివరాలన్నీ తెలియాలంటే హే భగవాన్ చూడాల్సిందే.

